తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
01 జులై 2024
పేజీలు : 08

# పిడుగుపాటు వల్ల ట్రాన్స్ఫార్మర్లు దగ్ధం

## బి టి పి ఎస్ లో సుమారు రూ 25 కోట్ల భారీ నష్టం..

- టీజీ జెన్కో,ఏపీ జెన్కో ఇప్పటివరకు ఇలాంటి ప్రమాదం జరగలేదు..
- లైటర్ కండక్ట్ ఏర్పాటు చేయకపోవడం వల్లె ఈ ప్రమాదం..









**మణుగూరు, జూన్ 30 (జనంసాక్షి):** మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో శనివారం పిడుగుపాటుకు మంటలు ఎగిసిపడ్డాయి. ఉద్యోగులు అప్రమత్తమై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. పిడుగు పడి ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం అయ్యాయి. భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఆదివారం విద్యుత్ కేంద్రంలో అగ్గి ప్రమాదానికి గురైన ట్రాన్స్ఫార్మర్ ని థర్మల్ పవర్ స్టేషన్ డైరెక్టర్ లక్ష్మయ్య ,సీఈ బిచ్చన్న సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ. రాత్రి 7.26 నిమిషాలకు పిడుగు పడి హైడ్రోజన్ సిలిండర్లు దగ్ధమయ్యాయని సిసి టీవీ ఫుటేజ్ ఆధారంగా పిడుగు పాటు వల్ల ప్రమాదం జరిగిందని గుర్తించారు. హైడ్రోజన్ సిలిండర్ల రెండు బుషింగ్లు దగ్ధమయ్యాయి. ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లు పూర్తిగా కాలిపోతే సుమారు మిగతా 2లో..

# జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు..

- చిన్న రోగానికి పెద్ద వైద్యం..
- రోగి భయం.... వైద్యునికి ఆదాయం..
- ఏసి, టీవీ లు పెట్టి ఐ సి యు లో వైద్యం కట్ చేస్తే లక్షల్లో బిల్..
- బిల్ కట్టు పేసెంట్ పట్టు అనే ధోరణిలో ప్రైవేట్ ఆసుపత్రులు..



**మణుగూరు, జూన్ 30 (జనంసాక్షి):** వైద్యో నారాయణ హరి" అనేది వైద్యులను దేవతలు, దేవుని సమానంగా గౌరవించేవారు. ఇప్పుడు ఆసుపత్రి బిల్లులు కట్టలేక కుటుంబ సభ్యులకు ఉరి అనే చందంగా మారింది. ఏ చిన్న గాయమైనా రోగ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరి అవు తుంది. ఇక పెద్ద జబ్బులు, దీర్ఘకాలిక జబ్బులైయితే కుటుంబ సభ్యులు ఆస్తులు మిగతా 2లో..

# బిఆర్ఎస్ బలహీనత బిజెపికి బలమైంది

## బొగ్గు బ్లాకుల వేలం పై ఐదు నుంచి ఆందోళనలు - మీడియా సమావేశంలో కూనంనేని




**ఖమ్మం అర్సి,30 (జనంసాక్షి):** తెలంగాణలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు సిపిఐ ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతుందని "అందుకు తగిన కార్యాచరణ రూపొందించనున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. తెలంగాణ ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ అంతర్భాగంగా ఉందని చైతన్య వంతమైన ఈ రాష్ట్రంలో బిజెపికి అవకాశం దక్కదన్నారు. నిర్మాణం లేకుండా సెంటిమెంట్ పై ఆధారపడిన బిఆర్ఎస్ అధికారంలో లేకుండా బతకడం కష్టమని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ లేదా - ఇతర రాజకీయ పక్షాలకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు సిపిఐకి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి సమావేశ నిర్ణయాలను ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి 10 జిల్లాల్లోను కమ్యూనిస్టు పార్టీకి నిర్మాణం ఉందని దానిని మరింత విస్తృత పరిస్తే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. బలమైన ప్రాంతాలను పార్టీ విస్తృతికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. పొత్తులు -అనివార్యమవుతున్నాయని కాని ఇదే సమయంలో ఇతరులపై ఆధారపడే అవకాశం రాకుండా భవిష్యత్తు కార్యాచరణ ను రూపొందిస్తున్నామని కూనంనేని తెలిపారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే కమ్యూనిస్టులు బలంగా ఉన్నచోట కాంగ్రెస్ భారీ మెజార్టీతో -విజయం సాధించిందని కమ్యూనిస్టులు బలహీనంగా ఉన్నచోట బిజెపి గెలిచిందన్నారు. కాంగ్రెస్ సైతం ఈ వాస్తవాన్ని గుర్తించాలని -పలుకుబడి కలిగి ప్రజల్లో సానుకూల భావనతో ఉన్న కమ్యూనిస్టులను గుర్తించాలని డిఎంకె మాదిరి మిత్ర పక్షాలకు కూడా సరైన అవకాశాలు కల్పించాలని కూనంనేని సూచించారు.కమ్యూనిస్టుల కార్యాచరణ, బిజెపి వ్యతిరేక ప్రచారం నిర్వహించడం వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా తగ్గిందని సాంబశివరావు తెలిపారు. బిజెపి మతోన్మాద మిగతా 2లో..

# బిఆర్ఎస్ బలహీనత బిజెపికి బలమైంది

ప్రచారాన్ని తిప్పికొడుతూ దేశ వ్యాప్తంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడం జరిగిందని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అంశాల వారీగా మద్దతునిస్తూనే ప్రజా సమస్యలు ముఖ్యంగా సంఘటిత, అసంఘటిత కార్మిక – వర్గం, రైతులు, కూలీలు, మధ్య తరగతి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడతామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపియేతర రాజకీయ – శూన్యతను భర్తీ చేసేందుకు సిపిఐ సిద్ధమవుతుందన్నారు. ఇందు కొరకు ఒక పక్క ఆందోళనలు మరో పక్క సైద్ధాంతిక శిక్షణ ప్రచారాలను బొగ్గు బ్లాకుల విషయంలో బిజెపి, బిఆర్ఎస్ ది ఒక్కటే వైఖరి అని బిజెపి, ఎంఎండిఆర్ చట్టాన్ని తీసుకు వస్తుంటే బిఆర్ఎస్ మద్దతునిచ్చిందని సాంబశివరావు తెలిపారు. బొగ్గు బ్లాకుల వేలం రాష్ట్రంలో బిఆర్ఎస్ అధి కారంలో ఉన్నప్పుడే మొదలైందని కోయగూడెం అరవిందో కంపెనీకి –మరో చోట అవంతి కంపెనీకి కట్టబెట్టి ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ముసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఆయన తెలిపారు. బొగ్గు బావుల విషయంలో –బిజెపి కి చెందిన కేంద్ర మంత్రి కిషన్రెడ్డి అబద్దాలు చెప్పడంలో మోడీనే మించి పోయారన్నారు. ఇతర రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలకు బొగ్గు –ఉత్పత్తిని అప్పగించి నప్పుడు తెలంగాణలో ఎందుకు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు. చట్ట విరుద్ధమైన బొగ్గు బ్లాకుల వేలాన్ని –అడ్డుకుంటామన్నారు. వేలాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై ఐదు నుంచి ఆందోళనలు చేస్తామని సాంబశివరావు తెలిపారు. జూలై ఐదున కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో ఆందోళనలు చేస్తామని బొగ్గు బ్లాకుల వేలాన్ని ఉపసంహరించుకునేంత వరకు. –తమ ఆందోళన కొనసాగుతుందని సాంబశివ రావు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు ఒకటిన కలెక్టరేట్లను ముట్టడించాలనిసిపిఐ నిర్ణయించిందన్నారు. సమావేశంలో తీసుకున్న కార్యాచరణను అమలు చేస్తూ హన్మకొండలో పార్టీ నిర్మాణ కౌన్సిల్ల నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని సాంబశివరావు తెలిపారు. మీడియా సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయ సమితిసభ్యులు పల్లా వెంకట రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, పర్శ పద్మ, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, బాల మల్లేష్, బాల నర్సింహా, కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు..





అమ్ముకోవడమో అప్పుల పాలవ్వడం జరుగుతోంది. వినటానికి ఇబ్బంది అయినా ఇదే పచ్చి నిజం. ఇంత ఖర్చు చేసిన రోగి బతుకుతాడనే నమ్మకం లేకపోవడమే... ఎన్ని పరీక్షలు చేసిన జబ్బు కు తగ్గ మందు ఇవ్వలేక పోతున్నారు. వైద్యం తెలియక....లేక తెలిసి మోసం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికే వైద్య వృత్తి పై నమ్మకం కోల్పోతుంది. జబ్బు వస్తే డబ్బు కావాలని, డబ్బు పెట్టిన జబ్బు తగ్గదనే ధోరణి ప్రజల్లో వచ్చేసింది. రీసెర్చ్ సెంటర్లు ,సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన పరిస్థితులు మారటం లేదు. మరణాలు తగ్గటం లేదు. రోజురోజుకు జరుగుతున్న పరిణామాల దృష్ట్యా ఇటీవల వైద్య రంగంలో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి, ఇవి వైద్యులపై సమాజం చూపే నమ్మకం, గౌరవం వైద్య వ్యవస్థలోని విధానాలను ప్రభావితం చేశాయి.

నూతన నిబంధనలు , నైతిక నియమాలు: వైద్యులు, ఔషధ కంపెనీల మధ్య సంబంధాలు నియంత్రించేందుకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ ఎం సి) నిబంధనలు వెలువరించాయి. ఇటువంటి సంస్థలు వైద్యుల ఆచరణ, నైతికత మీద నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నాయి. ఔషధ కంపెనీల నుంచి బహుమతులు పొందడం వంటి చర్యలను నిషేధించడం ద్వారా వైద్య సేవల్లో పారదర్శకతను పెంపొందించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇవి కేవలం కాగీతాలకే పరిమితం అవుతున్నాయి. రోగులకు రోగ నివారణ జరగక చాలా మంది మరణిస్తున్నారు.

సాంకేతిక పరిజ్ఞానం, డిజిటలైజేషన్: సాంకేతిక పరిజ్ఞానం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. టెలిమెడిసిన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ), రోబోటిక్స్ వంటి టెక్నాలజీలు వైద్య సేవలను మెరుగుపరచడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇది అందరికి వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు మరియు సమర్థవంతంగా ఉండేందుకు సహాయపడుతోంది. సరైన శిక్షణ అవగాహన లేకపోవడం వల్ల సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించలేకపోతున్నారు.

వైద్య విద్య శిక్షణలో మార్పులు: వైద్య విద్యా విధానాలు కూడా మార్పులు చవిచూస్తున్నాయి. నూతన శిక్షణా పద్ధతులు, అప్డేటెడ్ సిలబస్, మరియు ప్రాక్టికల్ శిక్షణ వల్ల వైద్యులు మరింత నైపుణ్యం పొందుతున్నారు. తాజా పరిజ్ఞానాలతో ఉన్న కండిషన్లను క్షణాల్లో పసిగట్టి చికిత్స చేసే సామర్థ్యాన్ని పెంచడం జరుగుతోంది. దీంతో దీర్ఘకాలిక వ్యాధులు కొత్తరకం జబ్బులను నయం చేయటానికి ఉపయోగపడుతుంది.

చికిత్సా విధానాలు మరియు మార్గదర్శకాలు: ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ( ఐ సి ఎం ఆర్) వంటి సంస్థలు సాధారణ ఆరోగ్య పరిస్థితుల కోసం స్టాండర్డ్ ట్రీట్మెంట్ గైడ్లైన్స్ జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు చికిత్సలో సమానత మరియు సమర్థతను పెంపొందిస్తున్నాయి. ఇది రోగులకు మెరుగైన చికిత్సను అందించడంలో సహాయపడుతోంది.

పారదర్శకత, బాధ్యతలు:

వైద్యులపైన వైద్య సేవలపైన నమ్మకం పెంపొందించడానికి పలు నూతన మార్గదర్శకాలు, నిబంధనలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇది వైద్య సేవల నాణ్యతను, పారదర్శకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తోంది.వీటితో పాటు, రోగుల వైపు నుండి కూడా అవగాహన, హక్కుల గురించి పరిజ్ఞానం పెరుగుతోంది. ఈ మార్పులు మొత్తం వైద్య రంగంలో పాజిటివ్ మార్పులను తీసుకువస్తున్నాయి, వైద్య సేవల నాణ్యతను పెంపొందించడంలో తోడ్పడుతున్నాయి.?ం

## సహకార సంఘంలో సభ్యత్వాల నమోదు



చిట్యాల జూన్ 30(జనం సాక్షి): చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం జులై 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, పాలకవర్గ సభ్యులు ప్రకటనలో తెలిపారు.సహకార సంఘం పరిధిలోని చిట్యాల, వట్టిమర్తి, వనిపాకల, నేరడ, ఎలికట్టే, ఉరుమడ్ల, వేంబావి, తాళ్ల వెల్లంల, గ్రామాల రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు, 1బి ఫాం, రెండు ఫోటోలు, రూ.330 చెల్లించి సంఘంలో సభ్యత్వం పొందాలని తెలిపారు.

## అదృశ్యమై.. ఉరి తాడుతో చెట్టుకు వేలాడుతూ..?



చంద్రుగొండ జూన్ 30 (జనంసాక్షి ): రెండు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి సమీప అటవీ ప్రాంతంలో ఉరితాడుతో చెట్టుకు వేలాడుతూ.. విగత జీవిగా కనిపించిన సంఘటన మండలంలో ఆదివారం వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన షేక్. గిడే సాహెబ్ (50) శనివారం ఉదయం ఇంటి నుంచి తనకు గల ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో కంగారు పడిన కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఆదివారం తిప్పనపల్లి, రాంపురం గ్రామాల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో అదృష్టమైన వ్యక్తి చెట్టుకి ఉరితాడుతో వేలాడుతూ కనిపించాడు. కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న టూ టౌన్ పోలీసులు స్థానిక పోలీసుల సహకారంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పిడుగుపాటు వల్ల ట్రాన్స్ఫార్మర్లు దగ్ధం

రూ 25 కోట్ల వరకు ఆస్తి నష్టం జరగవచ్చన్నారు. పాక్షికంగా జరిగి ఉంటే ట్రాన్స్ఫార్మర్ తిరిగి రీప్లేస్ చేయడానికి 45 రోజులు పడుతుంది అన్నారు. ఈ ప్రమాదం వల్ల ఒకటి రెండవ యూనిట్లు నిలిపివేస్తున్నట్టు తెలిపారు. అగ్ని ప్రమాదం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. గత 25 సంవత్సరాలుగా పవర్ ప్లాంట్ లో పిడుగుపాటు వల్ల నష్టం జరగలేదన్నారు. పిడుగు పడకుండా ఉండటానికి లైటర్ కండక్ట్ ఏర్పాటు చేస్తారు. ఏర్పాటు చేశారా లేదా అనేది విచారణలో బయటపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి టి పి ఎస్ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐవో ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో పాలస్తీనాకు సంఘీభావంగా ర్యాలీ

ఖమ్మం టౌన్,జూన్30(జనంసాక్షి)

స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఫలస్తీనాకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం స్థానిక షాదిఖాన నందు నిర్వహించిన ముగింపు సమావేశంలో ఎస్ ఐ ఓ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ హఫీజ్ మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకాన్ని తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్ గాజాలో సృష్టిస్తున్న మారణహోమం 21వ శతాబ్దంలో మానవాళిపై జరిగిన అత్యంత అనాగరికమైన చర్య అని, వేలాది ముక్కుపచ్చలారని పసివారిని సైతం బలి తీసుకున్న రక్తపిశాచిగా నెతన్యాహు చరిత్రలో మిగిలిపోతాడని అన్నారు.గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో తీవ్రంగా నిరసన తెలియజేస్తున్నాయని. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని ఎస్ఐవో డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఐ ఓ రాష్ట్ర పి ఆర్ మీడియా సెక్రెటరీ ఫైసల్ ఖాన్, క్యాంపస్ సెక్రెటరీ తాజుద్దీన్, జిల్లా అధ్యక్షులు ఆమెరు ఉసామా, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ హలీం జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ, షేక్ యం పి జె జిల్లా అధ్యక్షులు ఖాసిం మరియు ఎస్ఐవో సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐవో సభ్యులు ఫలస్తీనాకు సంఘీభావంగా ప్లకార్డులు ప్రదర్శించారు.




# ప్రమాదబాధితుడిని ఆదుకుంటున్న అధ్యాపకులు

## యువకుడికి ప్రాణాలు కాపాడుకుందాం - ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం

కారేపల్లి, జూన్30(జనంసాక్షి) : కారేపల్లి కి రామగిరి సంపత్ కారేపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. నాల్గు రోజుల క్రితం లారీ ఢీకొని తలకు గాయమై మెదడు దెబ్బతగలటంతో ఆసుపత్రిలో జీవచ్ఛవంగా పడి ఉన్నాడు. వైద్యం చేయించటానికి తండ్రిలేదు, తల్లికి ఆర్థిక స్థోమత లేక తల్లడిల్లుతుందని తెలుసుకున్న కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తమ విద్యార్థి వైద్యం కోసం ముందుకొచ్చారు. ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం ఆధ్వర్యంలో ఇప్పటి వరకు రూ.62531 లను అధ్యాపకులు బాధిత కుటుంబానికి అందజేశారు. తమ కళాశాల ఆధ్యాపకులతో పాటు విద్యార్థులు కూడా తమ తోటి మిత్రుడిని కాపాడుకోవటానికి ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆర్థికసాయం చేసిన వారిలో కేఎస్.రామారావు, అనిత, నాగేశ్వరరావు, చీన్యా, రాజకుమారి, సాగర్, కలాం ప్రసాద్ తదితరులు ఉన్నారు.





# గౌరవంగా పదవి విరమణ పొందడం అదృష్టం

## నల్లగొండ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

## ఎస్సై నందులాల్ పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలుకు హాజరైన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ జనం సాక్షి జూన్ 30

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని పదవి కాలంలో తాము చేసిన సేవలే గుర్తింపునిస్తాయని నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అన్నారు. ఆదివారం పదవి విరమణ పొందుతున్న ఎస్సై సపావత్ నందులాల్ కు వీడ్కోలు సమావేశం దేవరకొండ అంబేద్కర్ భవనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పదవి విరమణ ఉంటుందని ఉద్యోగంలో చేసిన సేవలు ఎప్పుడు గుర్తుండిపోతాయని అన్నారు. గడిచిన 42 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో వివిధ స్టేషన్లో వివిధ హోదాలలో విధులు నిర్వహించి, అధికారుల మన్ననలు పొందారని,సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్కు లేకుండా వారు అందించిన ఉత్తమ సేవలకు గాను అంచలంచెలుగా పదోన్నతులు పొందుతూ ఏఎస్ఐ గా ,ఎస్సైగా పదోన్నతి పొందాలని అన్నారు. నందులాల్ పోలీస్ శాఖకు అందించిన సేవలు మరువలేవని వారి సేవలను కొనియాడారు, తదనంతరం శాలువలు పూలమాలలు జ్ఞాపికలు బహుమతులతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వేడుకోలు పలికారు. పదవి విరమణ అనంతరం భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ఇవ్వాలని, వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, పోలీసు శాఖ తరపున మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ సహాయ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సిఐ నరసింహులు,వీటితోపాటు ఎస్ఐలు,పోలీసు శాఖ సిబ్బంది,కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




# గ్రామంలో నెలకొని ఉన్న డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - డి.వై.ఎఫ్.వై జిల్లా కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్

మునగాల, జూన్ 30(జనంసాక్షి): మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ ఆదివారం గ్రామంలోని ప్రధాన రహదారి అయిన ఆర్అండ్బి రోడ్డుపై వర్షపు నీరు ఆగడంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రధాన రహదారి ఐన స్థానిక మూడో వార్డులో ఈ రహదారిపై చిన్న వర్షం పడితే చాలు నీరు రోడ్డుపై నిలిచి ఉంటుందని, ఊరికి ప్రధానమైన రహదారి కావడంతో ప్రజల రాకపోకలకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చుట్టుపక్కల ఇంట్లో వారు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున వెంటనే ఈ సమస్యను సంబంధిత అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని, అలాగే గ్రామంలో అనేక చోట్ల డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమైంది కావున గ్రామాలలో డ్రైనేజీ ఉన్న ప్రదేశాలలో బీచింగ్ పౌడర్ చల్లాలి అని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు మాతంగి తిరపయ్య, ఎర్ర వెంకన్న, మాచర్ల ఉపేందర్, గ్రామ పెద్దలు గండు ఆదినారాయణ, మాచర్ల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.








# రైతు భరోసా పథకం పై రైతుల అభిప్రాయాల సేకరణ

కల్లూరు జూన్ 30(జనం సాక్షి) వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకంపై మండల పరిధిలోని కల్లూరు విశాల సహకార పరపతి సంఘం లో , చిన్న కోరుకొండి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వ్యవసాయ శాఖ అధికారులు ఆదివారం రైతుల అభిప్రాయాలు సేకరించారు. కల్లూరు సొసైటీ మహాజన సభ సమావేశం సొసైటీ అధ్యక్షులు బోబో లు లక్ష్మణరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశానికి జిల్లా రిజిస్టర్, ఆడిట్ అధికారి నీరజ, అసిస్టెంట్ రిజిస్టార్ అధికారులు. శ్రీదేవి, కళ్యాణి, శంకర్, పాల్గొని రైతుల నుండి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఆయా సొసైటీల పరిధిలోని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. రైతు భరోసా అమలకు భూమి లిమిట్ అనేది ఉండటం అవసరం అన్నారు. అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలంటే ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాల్సిన అవసరం ఉందని అన్నారు. పది ఎకరాలు వ్యవసాయ భూమి కలిగిన రైతులకు, రైతు భరోసా అమలు చేయాలని అదేవిధంగా కౌలు రైతులను కూడా పరిగణలో తీసుకొని రైతు భరోసా అమలకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు., రైతులను గౌరవించి ప్రభుత్వం రైతుల ఆర్థిక స్థితిగతులు బలోపేతం అయ్యేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రోత్సాహాన్ని అందించిన రోజున అన్ని వ్యవస్థలు బాగుపడతాయని పలువురు రైతులు సమావేశంలో అభిప్రాయం వ్యక్తం చేశారు. తొలుతఈ కార్యక్రమం గురించి మండల వ్యవసాయ అధికారి మాదా బత్తుల రూప,మాట్లాడుతూ ప్రతి రైతు తాము సాగు చేస్తున్న పంటల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకోవాలని కోరారు. పంటల నమోదు వలన అనుకోని విధంగా ప్రకృతి వైపరీత్యాలు జరిగి పంట నష్టం జరిగినప్పుడు రైతులు ప్రభుత్వపరంగా పంట నష్టం పొందేందుకు అవకాశం ఉంటుందని.రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభిప్రాయం సేకరించి తీర్మానం చేశారు. రైతుల అభిప్రాయాల తీర్మానం ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కొండలరావు, సీఈవోలు బీరవెల్లి శ్రీనివాసరావు, చప్పిడి యాలాద్రి, చిన్న కోరుకొండ సొసైటీ అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు వరంగల్ డిప్యూటీ రిజిస్టర్ వాల్య నాయక్ ఖమ్మం అసిస్టెంట్ రిజిస్టర్ సందీప్, సీనియర్ ఇన్స్పెక్టర్ మౌలానా, పలువురు రైతులు లక్కినేని రఘు, జాస్తి శ్రీనివాసరావు, ధారావత్ మోహన్ నాయక్, బండి శ్రీనివాసరావు గూగుల్లోతు ప్రసాద్, దామాల రాజు, రావి సూర్యనారాయణ, పలువురు సొసైటీ డైరెక్టర్ లు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుకాణ షెట్టర్ విషయమై వివాదం

## కిరోసిన్ డబ్బతోమహిళ అందోళన



కారేపల్లి, జూన్30(జనంసాక్షి) :

కారేపల్లి బస్టాండ్ సెంటర్లో వ్యాపార సముదాయం(దుకాణం గది) విషయమై వివాదంతో మహిళ కిరోసిన్ డబ్బతో వ్యాపార కాంప్లెక్స్ ముందు అందోళనకు దిగిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. దానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి బస్టాండ్ సెంటర్లోని సాయిలు మాస్టర్ కాంప్లెక్స్ లో ఒక గది అందోళన చేసిన మహిళకు సంబంధించినది. ఆ గదిని దాని పక్కనే ఉన్న వ్యాపారికి కొన్ని సంవత్సరాల క్రితం తాకట్టు పెట్టి పైకం తీసుకున్నారు. అప్పు పైకం చెల్లించక పోవటంతో వ్యాపారి ఆ గదిని పూర్తిగా స్వాదీనం చేసుకోని మార్పులు చేర్పులు చేసుకున్నాడు. గదిని తాకట్టుపెట్టిన వారు తాము అప్పుచెల్లిస్తామని తమ గదిని తమకు అప్పగించాలని చెప్పినా వ్యాపారి గదిని అప్పగించకుండా బెదిరిస్తున్నాడంటూ తాకట్టుపెట్టిన వారు అందోళనకు దిగారు. తమకు తాకట్టుపెట్టిన షాపు ను కొనుగోలు చేయటం జరిగిందని, దీనిపై కోర్టులో కూడా కేసు నడుస్తుందని వ్యాపారి సంబంధికులు తెలిపారు. కారేపల్లిలో ప్లాట్ల రేట్లు పెరగటంతో షాపు తాకట్టుపెట్టి తర్వాత అమ్మి ఇప్పుడు దానిపై వివాదం చేస్తున్నారని వ్యాపారి సంబంధికులు ఆరోపించారు. వివాదం నడుస్తుండటంతో పోలీసులు అప్రాంతానికి చేరుకోని ఇరువర్గాలను సముదాయిస్తూ సివిల్ మేటర్ కోర్టు ద్వారా తేల్చుకోవాలని అప్పటి వరకు వివాదం చేయవద్దని సూచించారు.

# మంత్రి పదవికి సమర్థుడు మా బాలన్న

**వెనుకబడిన గెలిచిన ప్రాంతం దేవరకొండ అభివృద్ధి బాలు నాయక్ తోనే సాధ్యం**



దేవరకొండ జూన్ 30 జనంసాక్షి

దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ ను మంత్రిగా నియమించాలని దేవరకొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ సద్దాం హుస్సేన్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన క్యాబినెట్ లో లంబాడీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పదవికి బాలు నాయక్ తగిన సమర్థుడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంత మైన గిరిజన నియోజకవర్గం ఎక్కువగా ఎస్సీ.ఎస్టి. బీసీ. మైనారిటీల నిరుపేదలు ఎక్కువగా ఉండే నియోజక వర్గం దేవర కొండ అని అన్నారు. మారుమూల ప్రాంత మైన తెలంగాణ రాష్ట్రంలో దేవరకొండకు మంత్రివర్గంలో చోటు కల్పించలేదని, అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరాలే - దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి కావాలి అంటే నేనావత్ బాలు నాయక్ కి గిరిజన కోటాలో మంత్రివర్గంలో చోటు కల్పించాలని తెలిపారు. నేనావత్ బాలు నాయక్ సామాన్య కార్యకర్త నుంచి జడ్పిటిసిగా, మార్కెట్ కమిటీ చైర్మన్గా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా, ఎన్నో సేవలం దించిన నాయకుడిగా అనుభవం ఉందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో ఆశీర్వదించారని, నక్కలగండి ప్రాజెక్టు, ఎస్ఎల్ బి సి, మహిళా డిగ్రీ కళాశాల, మైనార్టీలకు సంబంధించిన ఉర్దూ మీడియం కళాశాల,అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలు ఇలా చూసుకుంటే చాలా పనులు మన దేవరకొండ నియోజకవర్గానికి కావలసిన పనులు చాలా ఉన్నాయని అన్నారు. దేవరకొండ పట్టణంలో,గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలు,నూతన ఆర్డిఓ ఆఫీస్ ఏర్పాటుకు ఇలా చూసుకుంటే చాలా పనులు అభివృద్ధికి నోచుకోని విషయాలు చాలా ఉన్నాయని అన్నారు. మారుమూల వెనుకబడిన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి పథంలో నడవాలంటే నిరంతరం ప్రజల శ్రేయస్సు ప్రజల మంచి కోరే ప్రజా నాయకుడు నేనావత్ బాలునాయక్ కు మంత్రి పదవిలో చోటు కలిపించాలని దేవరకొండ ముస్లిం మైనారిటీ తరఫున కోరారు.

# ప్రభుత్వ పాఠశాలను ప్రజలే కాపాడుకోవాలి..

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి..





మధిర ఆర్సి జూన్ 30. (జనంసాక్షి)

టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు బండారుపల్లి రాజారావు రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమం పాఠశాల సహ ఉపాధ్యాయులు వెంకటేశ్వర అధ్యక్షతన ఆదివారం చొప్పకట్లపాలెం పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చావ రవి మాట్లాడుతూ. రాజారావు 23 సంవత్సరాలు పైగా ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతగా పనిచేసి ఎందరో విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థానానికి ఎదగడానికి కృషి చేశారు. అలాగే ఉపాధ్యాయ సమస్యలపై వివిధ సందర్భాల్లో జరిగిన పోరాటాల్లో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయులు చైతన్యాన్ని నింపారు. వారి సేవలు భవిష్యత్తులో మరింతగా ఉపయోగపడాలని పేదల జీవితాల్లో వెలుగు నివ్వాలని కష్టజీవులకు అండగా ఉండాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నానాటికి పిల్లల సంఖ్య తగ్గిపోతుంది అని తెలిపారు. భవిష్యత్తులో ఇదే కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువ ప్రాంతాల్లో కనుమరుగే పరిస్థితి వస్తుంది. అందుకోసం వెంటనే ప్రభుత్వ పాఠశాలలో కేజీ తరగతులు ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని కోరారు. స్కావెంజర్లను ప్రభుత్వం నియమించాలని ఆయన కోరారు. ప్రమోషన్స్, బదిలీలపై వెళ్లిన పోస్టులో తక్షణమే ఉపాధ్యాయులు నియమించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తుని చక్కదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నాగూర్ వలి, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ ,ఎరుపాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు అనుముల కోటేశ్వరరావు, బండారు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, కోశాధికారి లంకా నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యులు రాజేష్, మహేంద్ర కుమార్, సురేష్ ,నీలం అజయ్ కుమార్, సైదారావు, మధిర మండల అధ్యక్షుడు కార్యదర్శి వినోద్ రావు, వీరయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు ఆంజనేయులు, మీరాఖాన్, సాంబయ్య, హెచ్ ఎస్ శర్మ మాజీ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, కస్తూరిబాయి రాజారావు కుటుంబ సభ్యులు రామారావు, రమణయ్య, కోటేశ్వరరావు, కృష్ణారావు, మణికుమార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడి ని ఖండిస్తూ ప్రజా సంఘాల నిరసన

## భూ మాఫీయా దౌర్జన్యాలను, వ్యతిరేకించాలని డాక్టర్ కె వి . కృష్ణారావు పిలుపు






ఖమ్మం బ్యూరో,జూన్30(జనంసాక్షి)

భూమికి సంబంధించిన వివాదం కోర్టు పరిధిలో ఉండగా కొందరు భూ మాఫీయా గా తయారై స్థలం తమదేనంటూ ఆ భూమిలో ప్రవేశించి, అక్కడున్న మహిళలపై దౌర్జన్యం , పాశవిక దాడి చేయడానికి ఖండిస్తూ ఆదివారం జిల్లా పరిషత్ సెంటర్ లో పలు ప్రజా సంఘాలు నిరసన ప్రకటించాయి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీర నారీమణుల ఆశయ సాధన సమితి , మహాత్మ జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ బాధ్యులు ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు మాట్లాడుతూ మహిళలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఒక స్థల వివాదం కోర్టు పరిధిలో ఉండగా ఇరుపక్షాలు ఆ స్థలంలో ప్రవేశించకూడదని , కోర్టు తుది తీర్పు వచ్చేవరకు ఉండకుండా వాసిరెడ్డి శ్రీనివాస్ మరి కొందరు ఆ స్థలంలో ప్రవేశించి , ఈ స్థలం తమదేనంటూ మహిళలపై దాడికి దిగటం హేయమైన చర్య అన్నారు. ఇలా ఒకసారి కాకుండా పలుసార్లు కూడా దాడులకు పాల్పడటం గమనిస్తుంటే కొంతమంది స్థానిక అధికారుల అండదండలు ఉన్నట్లు కనిపిస్తుందనీ ఆరోపించారు. ఖమ్మం నగరంలో ఒక భూ మాఫియా కొత్తగా తయారై భూ దందాలకు పాల్పడుతున్నట్లుగా ఈ ఉదంతం స్పష్టం చేస్తుందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు వలె ఖమ్మం నగరంలో కూడా భూ మాఫియా తయారైందని , అధికారులు దీనిపై దృష్టి సారించకుండా వదిలి వేస్తే ప్రభుత్వ భూములను కూడా ఈ మాఫియా కబ్జా చేయడం ఖాయమన్నారు. ఈ స్థలం తమదే అని అంటున్న వాసిరెడ్డి శ్రీనివాస్ ఇందులో రాజకీయ నాయకులను లాగడం ఎందుకని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కూడా వాస్తవాలను పరిశీలించకుండా గుడ్డిగా ఒక వ్యక్తిని నమ్మడం సమాజ సం కాదన్నారు. కోర్టు, పోలీసుల వ్యవస్థ ఉండగా క్రిమినల్స్ తరహాలో వాసిరెడ్డి శ్రీనివాస్ వంటి వ్యక్తులు చట్టాన్ని తమ చేతులు తీసుకోవడం ఏమాత్రం భావ్యం కాదన్నారు. పదేపదే ఈ విధమైన దౌర్జన్యాలకు పాల్పడితే క్షమించేది లేదని , ప్రజాస్వామ్య బద్ధంగానే తాము ఈ సమస్యను ఎదుర్కొంటామని , దీనిపై మరింత ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ,మహాత్మ జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పేల్లూరి విజయకుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బాలిని భాస్కర్ రెడ్డి , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , బాధితులు చేపూరి సంధ్యారాణి , శ్రావణి , నైనీషా, మలీదు నవజ్యోత్ , వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పగిడిపల్లి నాగేశ్వరావు, రవీందర్ నాయక్ , మహిళా నాయకురాలు అనంత లక్ష్మి , ధనలక్ష్మి, స్వరూప ,చంద్రకళ, జయ, మరియ కుమారి ,జ్యోతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - రేపాల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రీశైలం

మునగాల, జూన్ 30(జనంసాక్షి): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపాల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రీశైలం అన్నారు. మండలంలోని తాడ్వాయి గ్రామంలో ఆదివారం రేపాల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో విష జ్వరాలు ప్రబలకుండా ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీశైలం మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి వార్డుల్లో డ్రైనేజీలు, రోడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ మూడు నెలల పాటు ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరాలు ప్రధానంగా దోమల ద్వారా ప్రబలుతాయని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని, ముఖ్యంగా ఉపయోగంలో లేని పడవేసిన తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరి చిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగుతాయని, వాటిని వెంటనే తొలగించాలని అన్నారు. డాక్టర్ వినయ్ కుమార్, వైష్ణవి, జాతీయ కీటక జనీత నివారణ ప్రోగ్రాం సబ్ యూనిట్ ఆఫీసర్ లు ఎం సుదర్శన్, షాబుద్దీన్, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, ఏఎన్ఎంలు సుచరిత, మమత, ఆశ వర్కర్లు, మలేరియా ఫీల్డ్ వర్కర్లు ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ తొలిదశ ఉద్యమకారులను సన్మానించిన ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి



కొత్తగూడెం,జూన్ 30 (జనంసాక్షి):
1969లో తెలంగాణ తొలి ఉద్యమానికి బీజం వేసి ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నడుపిన ఆనాటి తెలంగాణ తొలిదశ ఉద్యమకారులను ఉర్దూ ఘర్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి ఘనంగా సన్మానించిచారు. ఈ సందర్భంగా నయీమ్ ఖురేషి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం 1947లో వచ్చినప్పటికీ మన తెలంగాణకు నిజాం సర్కార్ నుంచి విముక్తి 17 సెప్టెంబర్ 1948 లో రావడం జరిగిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణ చాలా నష్టపోవటం జరిగిందన్నారు. 1968 జులై 1 నాడు కేటీపీస్ పాల్వంచలో టిఆర్సి ద్వార 1400 ఉద్యోగాలున్నప్పటికి తెలంగాణ వాళ్లకు కేవలం 200 ఉద్యోగాలు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తు కృష్ణ కేటీపీస్ సాధారణ కార్మికుడు నిరాహార దీక్ష ద్వార ఉద్యమం నిర్వహించడాన్నారు. తొలత ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులు ఉద్యమం కోనసాగించి నప్పటికీ 2012 సకల జనుల సమ్మె ద్వార మన తెలంగాణ పోరాడి సాధించున్నమ్మన్నారు. కానీ ఉద్యమకారుల కోసం గత ప్రభుత్వం ఏది చేయలేదన్నారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఫించన్ 25 వేలు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలము, ఆరోగ్యశ్రీ కార్డు, ఫ్రీ బస్సు పాస్, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూఘర్ కార్యదర్శి మహమ్మద్ షరీఫ్, కోశాధికారి జావీద్ సతె, సీనియర్ కాంగ్రెస్ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జానీ పాషా, ఏఎస్ జె మాజీ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, బాబు జానీ, దుమ్ముడి నాగేశ్వర్ రావు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మహిళలు వైద్య సేవలు అందించడం అభినందనీయం

## అంకితభావంతో వైద్య సేవలు అందించిన శకుంతలకు ఘన సన్మానం



టేకులపల్లి, జూన్ 30 (జనంసాక్షి):
నాడు ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో మహిళా ఉద్యోగులు వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమని మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ అన్నారు. సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా విధులు నిర్వహి స్తున్న వీసం శకుంతల ఆదివారంతో ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఉద్యోగ విరమణ వేడుక సమావేశం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసి ఆమెకు ఘనంగా సన్మా నించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేయాలంటే మహిళలు భయపడే రోజుల్లో గిరిజన కుటుంబం నుంచి వచ్చి 34 సం వత్సరాలకు పైగా వైద్య ఆరోగ్య శాఖలో అంకితభావంతో సేవలందించ డం, ఆ రోజుల్లో సక్రమంగా రహదారులు, కమ్యూనికేషన్స్ లేకున్నా కాలినడకన కొన్ని కిలోమీటర్లు నడిచి కూడా మారుమూల ప్రాంతాలలో గిరిజ నులకు ప్రభుత్వం ఇచ్చేవైద్య సేవలు అంకితభావంతో ప్రజలకు అందిం చడంలో వీసం శకుంతల కృషి మరిచి పోలేనివి అని దీనికి నిదర్శనం ఇప్పటికీ ప్రజలు ఆమెకి ఇస్తున్న గౌరవమే అని అన్నారు. శకుంత లకు ఓర్పు, సహనం ఇతరులకు ఎంతో ఆదర్శమని ఈ సందర్భంగా వైద్యాధికారి ఆమె సేవలను కొనియాడారు. 1990 మే లో వేలేరుపాడు కోయిదాలో ఏఎన్ఎం గా ఉద్యోగం పొంది సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గంగారం సబ్ సెంటర్ లో, రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం గా పనిచేసి హెల్త్ సూపర్వైజర్ గా పదోన్నతిపై సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తిరిగి వచ్చి ఇక్కడ వైద్య సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా వక్తలు ఆమెతో కలిసి పని చేసిన తమ అనుభవాలను ఆమె అందించిన విశేషమైన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు వజ్జా పార్వతి, సీతమ్మ, భద్రమ్మ, సత్యవతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా,ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, పబ్లిక్ హెల్త్ నర్సులు చంద్రకళ, దయామణి, తెరోజా, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుజ్జా విజయ, కృష్ణ కుమార్, వైద్య సిబ్బంది బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ -10 నిర్వహణపై సమీక్ష

## బాలకార్మికులు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై వుంది..

## ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ వి.అశోక్ కుమార్

ఖమ్మం ఆర్సి,జూన్30(జనంసాక్షి)
జులై 1 నుండి 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్ - 10 కార్యక్రమంలో భాగంగా అడిషనల్ డీజీపీ శ్రీమతి శిఖా గోయెల్ (ఉమెన్ సేఫ్టీ వింగ్) ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ ,తదితర అధికారులతో సమీక్ష సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల వారిగా తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లితండ్రుల వద్దకు చేర్పించడం, అనాథలకు పునరావాసం కల్పించేందుకై ఆపరేషన్ ముస్కాన్ పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యా, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, స్వచ్ఛంద సంస్థలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీల భాగస్వామ్యంతో సమన్వయంతో ముందుకు సాగుతుందన్నారు. తప్పిపోయిన చిన్నారుల కోసం అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లు, బస్టాండ్ లను, జనసామర్థ్యం కలిగిన జంక్షన్లు, చౌరస్తాలు, నిర్మాణ స్థలాలు, హోటళ్లు, బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లను తనిఖీ చేయాలని అన్నారు. ఇందుకుగాను ప్రతీ డివిజన్ లో ఒక ఎస్.ఐ, నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లు కలిగిన ప్రత్యేక టీమ్‌లను జిల్లా అధికారులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ టీమ్‌లో ఒక మహిళా సిబ్బంది ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించి స్వాదీనం చేసుకున్న పిల్లలను ఆయా జిల్లాల్లోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీలకు అప్పగిస్తారని అన్నారు. చైల్డ్ వెల్ఫర్ కమిటీల ద్వారా దొరికిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తారని, సరైన చిరునామా దొరకని పిల్లలను షెల్టర్ హోంలలో ఉంచుతారని అన్నారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సందర్భంగా హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలలో బాల కార్మికులు దొరికినట్లైతే ఆయా యజమానులపై బాలకార్మిక నిషేధ చట్టం, వెట్టిచాకిరి నిరోధక చట్టం తదితర చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా గొర్రెలు, మేకల కాపరులుగా, కిరాణం షాప్‌లు, మెకానిక్ షాపులు, హోటళ్లలో పని చేస్తున్న వారిని, బిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలు, పౌల్ట్రీఫామ్‌లలో పని చేసిన, ఇతర ఏ ప్రాంతాల్లోనైనా పని చేస్తున్న వారిని గుర్తించి వారి తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించాలని, లేదా స్టేట్ హోమ్‌కు పంపించాలన్నారు.ఎవరైనా వీది బాలలను చూసినప్పుడు 1098 లేదా,112, 100, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఖమ్మం నుండి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న అడిషన్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టనున్న అపరేషన్ ముస్కాన్ -10 అన్నారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు లింగయ్య, లక్ష్మయ్య, సిఐ అప్సు, ఆరోగ్య శాఖ డాక్టర్ ప్రమీల, %ు%.విష్ణువందన (%ణజూా ,ఔజణ% మరియు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి) కార్మిక శాఖ చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, వ్వెంగమాంబ, శాస్త్రి, యేసుపాదం,నాలుగు డివిజన్ల పోలీసు డివిజన్ ఎస్ఐలు, టీమ్ సభ్యులు, జ్యోతి , షేర్ ఓపెన్ షెల్టర్ కోఆర్డినేటర్, డిస్ట్ కోఆర్డినేటర్ %ణజూఖ% సిబ్బంది పాల్గొన్నారు.

# జెడ్పీ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

భూదాన్ పోచంపల్లి, జూన్ 30(జనంసాక్షి):
భూదాన్ పోచంపల్లి మండలంలోని గ్రామాలలో జడ్పీ నిధులతో పలు అభివృద్ధి పనులకు జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఆదివారం నాడు శంకుస్థాపన చేశారు. దేశ్ ముఖి గ్రామంలో 5 లక్షల రూపాయ లు పాఠశాల అదనపు తరగతి గది , 5 లక్షల రూపాయలు బిల్డింగ్, కానుముక్కుల గ్రామంలో 5 లక్షల రుపాయలు యువజన సంఘ కాంపౌండ్ వాల్ మరియు 5 లక్షల రూపాయలు స్మశాన వాటిక కాంపౌండ్ వాల్, దోతి గూడెం గ్రామంలో 5 లక్షల రూపాయలు బిసి బిల్డింగ్ మరియు 5 లక్షల రూపాయలు గౌడ సంఘ కాంపౌండ్ వాల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, ఎంపీడీవో భాస్కర్, పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్, ఎంపీ ఓ మజీద్, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఎంపీటీసీ చిల్లర జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గం స్వప్న నరేష్ యాదవ్, కోట అంజిరెడ్డి, పగిళ్ల స్వప్నరామిరెడ్డి, నాయకులు సిద్ధగోని లింగస్వామి, కనుమోని కుమార్, శ్రీశైలం ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మానవాళి అభివృద్ధికి సోషలిజమే స్థిరమైన మార్గం

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్



ఖమ్మం టౌన్,జూన్30(జనంసాక్షి)
దేశంలో పేదలు కష్టజీవులు మధ్యతరగతి వర్గాల ప్రజలు జీవన ఆర్థిక విధానం చిన్న భిన్నం అవుతుందని ప్రజల మానవాళి సమస్యల పరిష్కారం సోషలిస్టు వ్యవస్థలోనే ఉంటుందని ఆ ప్రభుత్వ సాధన కోసం ప్రతి ఒక్కరు ఈ దోపిడీ పాలకవర్గాలపై పోరాటం నిర్వహించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు రెండో రోజు ఖమ్మం త్రీ టౌన్ సిపిఎం పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం అనే అంశంపై క్లాస్ యర్రా శ్రీకాంత్ గారు బోధించారు అనంతరంయర్రా శ్రీకాంత్ గారు మాట్లాడుతూ పెట్టుబడిదారీ వర్గాల రాజకీయ పార్టీలు పెట్టుబడుదారి పాలన విధానల కారణంగా కార్పొరేట్ శక్తులు భూస్వామశక్తులు ఆర్థికంగా బలపడుతున్నాయని దేశంలో ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రైవేటీ కరణ. ప్రపంచీకరణ. సరళీకరణ ఆర్థిక విధానాలు ఫలితంగా నిరుద్యోగము.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ రావు, బండారు యాకయ్య, 35వ డివిజన్ కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు, బండారు వీరబాబు ఎస్ కే సైదులు, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, ఎస్.కె ఇమామ్. త్రీ టౌన్ కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 3న చలో కలెక్టరేట్ ప్రోగ్రాం జయప్రదం చేయండి



టేకులపల్లి, జూన్ 30 (జనం సాక్షి):
కేజీబీవీ హాస్టల్స్ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కొరకు జులై 3న చలో కలెక్టరేట్ ప్రోగ్రాంను జయప్రదం చేయాలని ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్( ఇఫ్టు అనుబంధం) జిల్లా కార్యదర్శి గోనెల రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలోని కే జీ బీ వీ హాస్టల్లో జనరల్ బాడి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలోఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 470 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సుమారుగా 5000 మంది నాన్ టీచింగ్ వర్కర్స్ విద్యార్థినుల నాణ్యమైన విద్య కోసం 12 గంటలు శ్రమదోపిడి గురవుతూ అహర్నిశలు కష్టం చేస్తున్నా , వారి శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదన్నారు. ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత హామీలను అమలు చేయకుండా బుట్ట దాఖలు చేస్తున్నాయని అన్నారు. కే జీ బీ వీ లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కి బేసిక్ పేని నిర్ణయించి జీతాలు చెల్లించాలని అన్నారు.ఎన్నో ఏళు ్ళగా పోరాడి సాధించుకున్నచట్టాలను, కార్మికుల హక్కులకు రక్షణగా నిలిచినటువంటి 44 చట్టాలను 4 కోడ్ లుగా విభజించి ఆదాని ,అంబాని లాంటి బడా కార్పోరేట్ కంపెనీలకు కార్మికుల శ్రమను దోచిపెట్టడానికి ఈ ప్రభుత్వాలు చట్ట సవరణలు తీసుకొచ్చాయన్నారు. కే జీ బీ వీ లలో రిటైర్మెంట్ అవుతున్న మహిళా కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 10 లక్షల రూపాయలు అందించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి వారిని ఆదుకోవాలని అన్నారు. మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా ఈ ప్రభుత్వాలు అడ్డుపడుతున్నాయన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని కార్మిక సంఘాల డిమాండ్ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా పెడచెవిన పెడుతున్నాయ న్నారు. కే జీ బీ వీ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలన్నారు. కే జి బి విలలో ఖాళీగా అన్న క్రింది స్థాయి పోస్టులను నింపి వర్కర్లపై పనీభారాన్ని తగ్గించాలన్నారు.అలాగే ఏఎన్ఎం లకు నైట్ డ్యూటీలు తగ్గించి, సెకండ్ ఏఎన్ఎం పోస్టులను ఇవ్వాలన్నారు. ఈ ప్రభుత్వాలు ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు జులై 3 న జరిగే కలెక్టర్ ఆఫీస్ దగ్గర జరిగే ధర్నాకు కే జి బీ వీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు టేకులపల్లి ఏరియా కమిటీ అధ్యక్షుడు మదార్ , నాన్ టీచింగ్ వర్కర్స్ సునీత,విజయ, సాలమ్మ,బి. సునీత, ఉమా తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన వారిని సన్మానించిన అదనపై కలెక్టర్ నాయక్

ఖమ్మం అర్బన్, జూన్30(జనంసాక్షి)
ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. కలెక్టరేట్ లో సూపరింటెండెంట్ లు చెన్నాప్రగడ సత్యనారాయణ, డి. తిరుమలాచారి, హౌజింగ్ ఏఇ జి. శోభన్ బాబు లు పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పదవీ విరమణ పొందిన వారిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తమ ఉద్యోగంలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకితభావంతో పని చేశారని తెలిపారు. పదవీవిరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పదవీవిరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ ఎ.ఓ. అరుణ, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, వెంకన్న అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనివార్యం

**పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఏడీసీ బండారు ప్రసాద్ రావుకి సన్మానించిన ఎమ్మెల్యే**

**శేష జీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సాగాలి**

**నేనావత్ బాలునాయక్ దేవరకొండ శాసనసభ్యులు**

దేవరకొండ జనం సాక్షి జూన్ 30
ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని, పదవి విరమణ తర్వాత శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఏడిసి బండారు ప్రసాద్ రావు లక్ష్మి లా పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ బండారు ప్రసాద్ రావు రోడ్డు రవాణా శాఖలో గత 37 సంవత్సరాలుగా ప్రయాణికులకు విశిష్టమైన సేవలు అందిస్తూ, అంచెలంచెలుగా ఎదిగి ఏడీసీగా పదోన్నతి పొంది ఉన్నత అధికారుల మన్ననలు,పలు అవార్డులు పొందారని కొనియాడారు. పదవి విరమణ అనంతరం జీవితాన్ని కుటుంబ సభ్యుల మధ్య ఉల్లాసంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని గజమాలతో శాలువాలతో సత్కరించి ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది సమక్షంలో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పదవి విరమణ చెందుతున్న బండారు ప్రసాద్ రావు మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని తన జీవితకాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తు ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, డిపో సిబ్బంది, బండారు ప్రసాద్ రావు కూతురు అల్లుడు కుమారులు కోడళ్ళు మనవాళ్లు మనవరాలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# భూమిపై దౌర్జన్యం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

## బాధితుల ఫిర్యాదుతో రిమాండ్ కు తరలింపు



చుంచుపల్లి, జూన్ 30(జనం సాక్షి ):
"రూ.20లక్షలు ఇస్తే అంతా మేం చూసు కుంటాం.. లంబాడి, ఆదివాసీ సం ఘాల రాకుండా మేం మేనేజ్ చేస్తాం.. లేకుంటే మీ భూమిలో రాత్రికి రాత్రే గుడిశెలు వేయిస్తాం.." అంటూ భూమి లోనికి అక్రమంగా ప్రవేశించి బెదిరింపులు.. దౌర్జన్యానికి దిగడమే కాకుండా భూమిలో జెండాలు పాతేందుకు యత్నించి అడ్డుకున్న వారిపై సైతం దాడికి పాల్పడిన కొందరు వ్యక్తులపై కేసు నమోదు అయ్యింది. ఇందుకు సంబంధించిన బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూలూరుపాడు మండలం గోపాతండా పంచాయతీ పరిధిలోని మాచినపేటకు చెందిన బోడ వీరన్న, భూక్య రామకృష్ణ కలిసి దండమూడి రవీంద్ర అనే వ్యక్తి వద్ద రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, చుంచుపల్లి మండలం పరిధిలో గల సర్వే నెంబర్ 137/2అ/1/2, సర్వేనెంబర్ 137/2అ/2, 137/20/1/3లలో 10 ఎకరాల భూమినిఇ ఏడు కోట్లకు బేరం చేసి ది.25.10.2023న అడ్వాన్స్‌గా రూ.20 లక్షలు ఇచ్చారు. అనంతరం ఆ భూమిని డెవలప్ చేయుటకు కన్వర్షన్ పొందారు. సుమారు వారం రోజుల క్రితం లావుడియా ప్రసాద్, కొమరం బుచ్చయ్యతో పాటు మరి కొంత మంది వచ్చి మీరు భూమి కొన్నారు కానీ ఇది మొత్తం 1/70 యాక్ట్‌లో ఉన్నదని, ఇది ప్రభుత్వ భూమి అని, తాము గతంలో ఇక్కడ 200 మందితో గుడిసెలు వేయించినామని, తమకు, తమ పార్టీకి కొంత ఖర్చులు ఉన్నాయని చెప్పి ప్రసాదుకు, బుచ్చయ్యకు చేరో రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అడిగిన అమౌంట్ ఇస్తే ఆదివాసి సంఘాల నుండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా బుచ్చయ్య చూసుకుంటాడని, లంబాడి సంఘాల నుండి లావుడియా ప్రసాదు చూసుకుంటాడని చెప్పారు. డబ్బులు ఇవ్వకపోతే భూమిలో రాత్రికి రాత్రే గుడిశలు వేయిస్తామని బెదిరించారు. గతంలో కొమరం బుచ్చయ్య మమ్మల్ని బెదిరించి మా వద్ద 50,000లు తీసుకున్నాడని తెలిపారు. మరలా తిరిగి ఈ నెల 28న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు తమ భూమిలోనికి ట్రాలీ ఆటో, ఆటో, మోటార్ సైకిల్లా పై వచ్చిన లావుడియా ప్రసాద్, కొమరం బుచ్చయ్య, నూనావత్ రాంబాబు, బడ శ్రీనివాస్, బట్టు రాంజీ సంపత్, నందినితో పాటు మరి కొంతమంది అక్రమంగా సమావేశమై తమ భూమి లోనికి ప్రవేశించి భూమిలో గుంతలు తవ్వి నష్టం కలిగించారు. దీని విలువ సుమారు 25,000లు నష్టం వాటిల్లింది. జెండాలు పాతుతామని దౌర్జన్యం చేస్తూ మీకు భూమి ఇక్కడ ఎక్కడిది రా అని బూతులు తిడుతూ చేతులతో బోడ వీరన్నను, భూక్య రామకృష్ణపై దాడికి పాల్పడ్డారు. బాధితుడు బోడ వీరన్న ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీసులు లావుడియా ప్రసాద్, కొమరం బుచ్చయ్య, నూనావత్ రాంబాబు, టెడ్ శ్రీనివాస్, బట్టు రాంజీ సంపత్, నందినితో పాటు మరి కొంతమందిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. కాగా వీరి వెనుక పెద్దల హస్తం కూడా ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది.




## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్, కార్యదర్శి సట్టు రామకృష్ణ అన్నారు.కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రవి కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లింగారెడ్డి ఆదేశాల మేరకు డిజీఎస్ రవి కెలోతు, ఆర్ఎస్ విక్రమ్ రాజ్ ల ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట మండల పరిధిలోని జనగామ క్రాస్ రోడ్డులో ఉన్న రాజనాయక్ తండా నుండి గాంధీ నగర్ వరకు రోడ్లకు ఇరువైపులా పండ్లు, నీడ మొక్కల సీడ్ బాల్స్ ను వదిలారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం తప్పనిసరి అన్నారు.పెట్టిన మొక్కలను సంరక్షించేందుకు కృషి చేస్తామన్నారు.అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డిఎం ఫణీంద్ర కుమార్, సీఎం సర్వాణన్, ఎస్ఎం వెంకట రమణ, మేనేజర్ నిరంజన్, వెంగల్ రావ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## చొల్లేటి బాలరాజు ను సన్మానించిన పూర్వ విద్యార్థుల సంఘం

చిట్యాల జూన్ 30(జనం సాక్షి):
చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి రాష్ట్ర సహకార శాఖలో అడిషనల్ రిజిస్ట్రార్,చీఫ్ ఆడిటర్ గా 34 సం.లు పనిచేసిన చొల్లేటి బాలరాజు ఉద్యోగ విరమణ సన్మానోత్సవ%శీ% శనివారం నాడు హైదరాబాద్ లో నల్లకుంట ఆర్టీసి కళాభవన్ లో నిర్వహించబడింది. ఈ సన్మానం కార్యక్రమములో ఉరుమడ్ల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్ ఆధ్వర్యంలో చొల్లేటి బాలరాజు దంపతులను సన్మానించారు.అనంతరము పూర్వ విద్యార్థుల సంఘం ఉపాధ్యక్షుడు, నార్మూల్ మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉరుమడ్ల గ్రామానికి చెందిన చొల్లేటి బాలరాజు రాష్ట్ర సహకార శాఖలో అంచలంచలుగా పదోన్నతులు పొంది అడిషనల్ రిజిస్ట్రార్,చీఫ్ ఆడిటర్ గా పనిచేసే సహకార శాఖలో విశిష్టమైన సేవలందించారని రాష్ట్ర సహకార శాఖ ఉన్నతాధికారిగా ఎన్నో సేవలు అందించి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని అన్నారు.సహకార శాఖ అడిషనల్ రిజిస్ట్రార్ సహకార శాఖ టెబ్యునల్ మెంబర్ వి. భాస్కరాచారి మాట్లాడుతూ బాలరాజు రాష్ట్ర ప్రభుత్వం చే ఉత్తమ అధికారిగా ఎన్నో అవార్డులు పొందారని సహకార శాఖలో విశేష సేవలు అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కందాటి దామోదర్ రెడ్డి చోల్లేటి యోగేంద్రనాథ్ అడిషనల్ రిజిస్ట్రార్ మరియు హెచ్ వోడి జి శ్రీనివాసరావు, జాయింట్ రిజిస్ట్రార్లు శ్రీమతి అనిత , ప్రసన్న, జగన్మోహన్ , సహకార శాఖలో వివిధ స్థాయిల అధికారులు పాల్గొని బాలరాజు గారి దంపతులను సన్మానించారు.




## మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు పోరాటంఆగదు

### తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు ఒగ్గు సోమన్న మాదిగ

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాదిగ జర్నలిస్ట్ ఫోరం నాయకులు



పెన్ పహాడ్, జూన్ 30 (జనం సాక్షి ) :
ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కోసం 30 సంవత్సరాల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు ఒగ్గు సోమన్న అన్నారు. జులై 7న లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే మాదిగ అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలను ఆదివారం మండల కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. మాదిగల ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం జరిగిన పోరాటం కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు, 30 సంవత్సరాల పోరాటంలో సురేందర్ , భారతి, ప్రకాష్, జీవా, మహేష్, ప్రభాకర్, రవి వంటి ఎంతోమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి అమరత్వం పొందారని గుర్తు చేశారు. ఆత్మగౌరవ పోరాటానికి మూడు దశాబ్దాలు నిండిన సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మీసాల నాగయ్య, బొలికొండ వీరస్వామి, నన్నపంగా నవీన్, గంగారపు హరికృష్ణ, కత్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొండమల్లేపల్లి జూన్ 30 జనం సాక్షి :
పి ఏ పల్లి మండల పరిధిలోని అజ్మాపురం గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 - 2010 సంవత్సరాలనికి సంబంధించి పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు ఈ సమావేషంలో విద్యార్థులు వారి పాఠశాల అనుభవాలు ఉపాధ్యాయుల బోధన పద్ధతులు, సామాజిక స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు.ఎన్నో సంవత్సరాల తరువాత అందరం ఒకే చోట ఈ విధంగా కలవటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు అప్పటి ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య మరియు ఆంగ్ల ఉపాధ్యాయురాలు దీవంతలు పాల్గొన్నారు.సామాజిక బాధ్యతను కలిగి ప్రభుత్వ బడులను తమ మొక్క సహాయ సహకారాలతో బలోపేతం చేయాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమం విజయవంతం చేయటంలో రామావత్ శ్రీను, రామావత్ రాజేష్ అంజి.ల్,రవితేజ,జలంధర్,శ్రీను, %శ్రీ%వినోద్,మాలిక్ శిరీష్,హరేంద్రు చారి, కల్పన, రజిత, మానస, తదితరులు పాల్గొన్నారు




## రక్తదానం మరొకరి జీవితానికి వెలుగు

### వెన్నెల హాస్పటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



సూర్యాపేట ప్రతినిధి .(జనంసాక్షి): రక్తదానం మరొకరి జీవితానికి వెలుగని వెన్నెల ఆస్పత్రి డాక్టర్ నరేష్ మామిడి అన్నారు.డాక్టర్స్ డే సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ఇచ్చిన దాతలకు ఆరు నెలల వరకు వెన్నెల హాస్పటల్ లో ఓపి ఫీజు ఉండదని చెప్పారు. రక్తదానం ద్వారా అత్యవసరం సమయంలో చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నప్పుడు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఆరోగ్యవంతమైన వ్యక్తులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. రక్తం అందక ఎంతోమంది చనిపోతున్నారని, అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి నిర్వాహకులు బయ్య దయాకర్, బయ్య నారాయణ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడుచివరి మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూర్ ఎస్.. జూన్ 30( జనం సాక్షి)
మండల ప్రాదేశిక ఎన్నికలు జరిగి ఐదు ఏళ్ళు సమీపిస్తున్న సందర్భంగా సోమవారం మండల ఆఖరి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2019లో ఎన్నికైన ఎంపీటీసీలు ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల స్థాయి సర్వసభ్య సమావేశం కార్యక్రమాల్లో పాల్గొని మండలంలో జరిగే అభివృద్ధి సహకరించినందుకు గాను వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి తో పాటు ఎంపీటీసీలకు వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## గిరిజన జాతి సంక్షేమం,సంస్కృతీ సాంప్రదాయాలు కాపాడటమే సేవాలాల్ సేన అంతిమ లక్ష్యం

### సేవాలాల్ సేన రాష్ట్ర కన్వీనర్ సైదా నాయక్ - రాష్ట్ర కో కన్వీనర్ హుస్సేన్ నాయక్

కోదాడ టౌన్ జూన్ 30 ( జనంసాక్షి )
గిరిజన జాతి సంక్షేమం, సాంప్రదాయాలను కాపాడటమే సేవాలాల్ సేన అంతిమ లక్ష్యమని రాష్ట్ర కన్వీనర్, కో కన్వీనర్ లు మాలోతు సైదా నాయక్, బానోతు హుస్సేన్ నాయక్,రాజేష్ నాయక్ అన్నారు.ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా సదస్సు, నూతన జిల్లా కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క గిరిజన బిడ్డ సేవాలాల్ మహారాజ్ ఆశయసాధన కోసం పని చేయాలన్నారు. మన తండాలో మన రాజ్యం రావాలంటే సద్గురు సేవాలాల్ మహారాజ్ బాటలో పయనించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తి హక్కులు గిరిజనులకే దక్కేలా ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాన్నారు. గిరిజన అమరుల స్ఫూర్తితో గిరిజన ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా




ధరావత్ రవీందర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్యా నాగు నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్యా శోభన్, అధికార ప్రతినిధిగా గుగులోతు చందు నాయక్, కార్యదర్శిగా రవీందర్ లునావత్, సహాయ కార్యదర్శిగా సక్ర%శీ% లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్,పద్మబాయ్,బాలాజీ నాయక్,బలరాం నాయక్,శ్రీనివాస్ నాయక్, బాలాజీ నాయక్ ,నాగు నాయక్, రవి నాయక్, జాను నాయక్, రమేష్ నాయక్, వస్రం నాయక్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వికలాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి

మునగాల, జూన్ 30(జనంసాక్షి):



ఇటీవల మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామ సమీపంలో ప్రమాదానికి గురై హైదరాబాదులో చికిత్స పొందుతున్న వికలాంగురాలు అడిదెల వినీషా రెడ్డి, ఆమె అన్న అడిదెల రాజేష్ రెడ్డి ప్రస్తుతం హైదరాబాదులోనే ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం 15 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అడిదెల వినీషా రెడ్డి ప్రమాదం జరిగిన తర్వాత ఆమె కాలును పూర్తిగా తీసివేశారని, ఆమె అన్న అడిదెల రాజేష్ రెడ్డి కోమా పరిస్థితిలో ఉన్నాడని తెలిపారు. అంతేకాకుండా బాధితులకు న్యాయం చేయాలని మునగాల సిఐ, ఎస్ఐలను కలిసి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితులను వారికి వివరిస్తామని, అంతేకాకుండా అందుబాటులో ఉన్న మంత్రులను కూడా కలిసి బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరుతామన్నారు. అంతేకాకుండా ఈ పరిస్థితిని తెలిసిన దాతలు ముందుకు వచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సూర్యాపేట జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కందుల వీరబాబు, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు గోకుల శేఖర్ రెడ్డి, మునగాల మండల అధ్యక్షుడు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలు పై అభిప్రాయ సేకరణ

పాలకీడు(జనంసాక్షి)



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు మేరకు మండలంలో రైతు భరోసా అమలు పై రైతుల అభిప్రాయ సేకరణ కొరకు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు సర్వ సభ్య మహాజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతు బంధు కేవలం వ్యవసాయం సాగు చేసే రైతుల భూములకే రైతు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సంధ్యారాణి ,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పిఎసిఎస్ సిఈఓ వెంకటరెడ్డి ,వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్, వెంకటేష్ ,శారద, రైతులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీ పాస్టర్ యేసయ్య

కోదాడ, రూరల్ జూన్ 30(జనం సాక్షి)



శ్రీమతి వంటపాక జానకి ఏసయ్య కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు స్థానిక తమరబండపాలెం సుందరయ్య కాలనీలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో మొగులయ్య వీరమ్మ దంపతులకు చెందిన ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ వలన కాలిపోయిన గుడిసె బాధితులను కలసి పరామర్శించారు. వారికి కావలసిన నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు దేవుడు వారిని వారి కుటుంబాన్ని కాపాడాలని ఇంకా ఎవరైనా దాతలు ఉంటే వారికి సహకరించాలని దీవించారు. ఇట్టి కార్యక్రమంలో మోజస్, రాంబాబు, విజయ లక్ష్మి, మాధవి, అశ్విని, వరలక్ష్మి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కార్పొరేట్ శక్తుల ఎజెండా అమలు పరుస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని: తుమ్మల వీరారెడ్డి

చిట్యాల జూన్ 30(జనం సాక్షి):




ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ భారత ప్రధాని మోడీ కార్పొరేట్ శక్తుల ఎజెండా అమలు పరుస్తూ, ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు జరిగిన సిపిఎం నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగ యువతను కుదిపేస్తున్న నీట్ అవకతవకలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నూతనంగా పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్న కేంద్ర బడ్జెట్ ప్రజా సంక్షేమం కోసం, దేశాభివృద్ధే ధ్యేయంగా ఉండాలని కోరారు. కార్మిక, కర్షక హక్కుల కోసం సిపిఎం నిరంతరం పనిచేసే విధంగా ఆందోళన, పోరాటాలు రూపొందించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా లో పెండింగ్ లో ఉన్న యస్ యల్ బి సి, బ్రాహ్మణ వెల్లంల వంటి సాగు నీటి ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. భూమి సేద్యం చేస్తున్న అన్ని వర్గాల రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రైతు బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ శిక్షణా తరగతులకు ప్రారంభ సూచకంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవిష్కరించారు. అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, జిట్ట సరోజ,మల్లం మహేష్,పార్టీ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, చింతపల్లి బయ్యన్న, కుమ్మరి శంకర్,దండు రవి, ఐతరాజు నర్సింహా, కత్తుల లింగస్వామి,లడే రాములు, మెట్టు నర్సింహా, గుడిసె లక్ష్మినారాయణ, మాదరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజావాణి ఎంపిడిఓ రాంరెడ్డి

కొండమల్లేపల్లి జూన్ 30 జనం సాక్షి :



ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నేడు సోమవారం కొండమల్లేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ పి.రాంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిదిలోని ప్రజలు మీ మీ సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారని కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ప్రజలందరూ వారి వారి దరఖాస్తులను పెట్టుకొనుటకు గాను ప్రతి సోమవారం అవకాశం ఉంటుందని తెలిపారు ధరణి భూ సమస్యలతో పాటు గ్యాస్ సబ్సిడీ కోసం ఆధార్ కార్డు జిరాక్స్, తెల్ల రేషన్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు జీరాక్స్, గ్యాస్ బుక్ జీరాక్స్, కరంటు బిల్లు సబ్సిడీ కోసం తెల్ల రేషన్ కార్డు జీరాక్స్ కరంటు బిల్లు జీరాక్స్ మరియు అర్జీదారు యొక్క ఆధార్ కార్డు జీరాక్స్ ఇవ్వాలని ఇతర దరఖాస్తుల కొరకు అప్లికేషన్, ఆధార్ కార్డు జీరాక్స్ మరియు తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ ఇతర సంబంధిత పేపర్ల యొక్క జీరాక్స్ లు ప్రజావాణి కార్యక్రమంలో ఇవ్వాలని మండల కేంద్రంలోని ప్రజలందరూ ప్రజావాణి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రాంరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కుల నిర్మూలన కోసం ఐక్యంగా ఉద్యమించాలి

## -కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):



సమాజంలో నిచ్చెన మెట్ల వ్యవస్థ లాంటి కుల వ్యవస్థను నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ భవన్ ప్రారంభమైన కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తరతరాలుగా మనస్మృతి, మనుధర్మ శాస్త్రం ఆధారంగా మనిషిని మనిషిగా చూసే పరిస్థితి లేదన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగాన్ని తొలగిస్తామని, మను ధర్మ శాస్త్రాన్ని తీసుకొస్తామని అంటున్నారని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ ఫలాలను ప్రతి పౌరుడు అందుకునే రోజు రావాలంటే దేశంలో కుల వ్యవస్థ నిర్మూలించబడాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, విదేశీ విద్యా నిధి పథకం, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. సంక్షేమ హాస్టల్ సమస్యలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అన్నారు. అంతకు ముందు సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, జిల్లా ఉపాధ్యక్షులు,నందిగామ సైదులు,టేకుల సుధాకార్, మీసాల వీరబాబు,జిల్లా సహాయ కార్యదర్శి దుర్గారావు, జిల్లా నాయకులు హుస్సేన్, నరసింహారావు, పిట్ట గోపి,మెరిగ శ్రీను, కస్తాల మహేశ్, సందీప్, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కొండకింది అంజిరెడ్డికి సన్మానించిన మేడి హరికృష్ణ

చిట్యాల జూన్ 30(జనం సాక్షి):
విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించే ఉపాధ్యాయులకు ప్రజలలో మంచి గుర్తింపు,గౌరవం ఉంటుందని ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ అద్యక్షులు మేడి హరికృష్ణ అన్నారు.చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నా కొండకింది అంజిరెడ్డి ఉద్యోగ విరమణ సభలో పాల్గొన్ని వారిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలుపారు.ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఆయనకే సొంతం అన్నారు.

# వెలిమినేడు పాల సంఘం చైర్మన్ గా మారగొని యాదయ్య



చిట్యాల జూన్ 30(జనం సాక్షి):
వెలిమినేడు పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్ పదవి కాంగ్రెస్ కైవసం చేసుకుంది. చైర్మన్ పదవి కాలం పూర్తయి చాలా రోజులు అవడంతో ఆదివారం నాడు చైర్మన్ పదవితో పాటు రెండు డైరెక్టర్ పదవులకు ఎన్నికల అధికారి కందిమల్ల జోగారెడ్డి సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లోకాంగ్రెస్ అభ్యర్థి మారగొని యాదయ్య, బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ళ చిన్న నర్సిరెడ్డి లు డైరెక్టర్లుగా విజయం సాధించించారు.మొత్తం 10మంది డైరెక్టర్లకి గాను కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఏడుగురు ఉండటంతో చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం కావడం జరిగింది.చైర్మన్ గా మారగోని యాదయ్య ఎన్నికయ్యారు.అనంతరం ఎన్నికల అధికారి నూతన చైర్మన్ తో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ ను గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల సంఘం కార్యదర్శి మెడగోని సత్తయ్య, కాంగ్రెస్ కార్యదర్శి చిరగొని శ్రీశైలం, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, డైరెక్టర్ లు దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఏనుగు మల్లరెడ్డి,ఏర్పుల నర్సింహా, ఏనుగు చంద్రకళ,ఉంగరాల పటేల్,మేడబోయిన అంజయ్య,అంతటి నర్సింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, గోలి గణేష్,కాటం సత్తయ్య, దేశబోయిన. లింగస్వామి, చీమల.వీరేశం, కొంపల్లి. వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కౌలురైతులకు కూడా రైతుబంధు వర్తింపజేయాలి

## పిఎసిఎస్ చైర్మన్ కొణతం-సత్యనారాయణరెడ్డి

ఆత్మకూర్ ఎస్ జూన్ 30(జనం సాక్షి):
రైతులతోపాటు కౌలు రైతులకు కూడా రైతుబంధును వర్తింపజేయాలని పిఎసిఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని నెమ్మికల్ సహకార సంఘం కార్యాలయంలో "పిఎసిఎస్ ఏపూర్ శాఖ" ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధుపై రైతుల అభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కొణతం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సాగు చేయని, ఓపెన్ ప్లాట్ లకు రైతుబంధు తొలగించాలన్నారు. అదేవిధంగా 10 ఎకరాల లోపు రైతులందరికీ రైతుబంధు వర్తింపజేయాలన్నారు. దీనికి రైతులందరూ కూడా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ గజవెల్లి శ్రీనివాస్, ఏవో దివ్య, అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ కుమార్, సీనియర్ ఇన్స్పెక్టర్ రామ చంద్రయ్య, సీఈవో పట్నం లక్ష్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, సహకార సంఘం డైరెక్టర్లు, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు

# పదిలో 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు



నేరేడుచర్ల (జనంసాక్షి)న్యూస్ : పదవ తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన నేరేడుచర్ల పట్టణ పరిధి విద్యార్థిని, విద్యార్థులకు ఆదివారం ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్, నేరేడుచర్ల హరివిల్లు అధ్యక్షురాలు ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత ప్రశంస పత్రాలు, ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నూతనంగా ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరావు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్స్ ను ఏర్పాటు చేశారని, దీని ఉద్దేశం సమాజంలో విజ్ఞానాన్ని పంచటము, బిజినెస్ ప్రమోషన్స్, భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దటమన్నారు. విద్యార్థులు భవిష్యత్తు చదువుల్లో రాణిస్తూ మంచి ఫలితాలు సాధించాలని కోరారు. శ్రీవాణి స్కూల్ కరస్పాండెంట్ కొనతం సీతారాం రెడ్డి మాట్లాడుతూ ఇంపాక్ట్ క్లబ్ విద్యార్థులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. కరోనా తర్వాత విద్యార్థుల చదువులు, ప్రవర్తనల్లో మార్పులు వచ్చాయని అట్టి వారిపై ఇంపాక్ట్ క్లబ్ దృష్టి సారించి మోటివేషనల్ క్లాస్ ల ద్వారా మార్పు తేవాలని కోరారు.అంజలి,ప్రగతి, శ్రీవాణి, పినాకిల్ బాలికల గురుకుల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఎం. శరన్ తేజ్ సిహెచ్ లక్ష్మీ, ప్రియ,డి. మహేశ్వరి, ఏ.ఆశ్లేష, ఏ.బి జునైరా, యశస్వి సిరి వైష్ణవి, ఉపేంద్ర, శ్రావణి,సాయి వర్షిని, నవ్యతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్బు సభ్యులు బట్టు మధు,పోలిశెట్టి శ్రీధర్, శ్రీవాణి విద్యాసంస్థ కరస్పాండెంట్ కొణతం సీతారాం రెడ్డి, పినాకిల్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ ఎస్ కే మాదార్, రాచకొండ శేఖర్ రావు, రాచకొండ శ్రీను, వీరవల్లి కోటేశ్వరరావు, కొత్త లక్ష్మణ్, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి,సతీష్,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకాపర్తి పాల సంఘం చైర్మన్ పదవి కాంగ్రెస్ కైవసం

**ఉద్రిక్తతల నడుమ పాల సంఘం ఎన్నికలు**

**రికార్డుల మాయంపై పోలీసులకి ఫిర్యాదు**

**రికార్డులు స్వాదీనం తర్వాత పూర్తైన ఎన్నికలు**



చిట్యాల జూన్ 30(జనం సాక్షి):
చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో డైరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలు ఉద్రిక్త పరిస్థితుల నడుమ జరిగాయి. నూతన చైర్మన్ గా దాసరి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎన్నికల అధికారి మేడబోయిన సత్తయ్య సమక్షంలో జరిగిన ఎన్నికల్లో డైరెక్టర్లుగా దాసరి సైదులు, మామిడి శీను లు గెలుపొందారు. డైరెక్టర్ గెలిచిన దాసరి సైదులుని చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా ఎడ్ల మల్లయ్య మెట్టు ఇందిరమ్మ పటేల్ అమృత రెడ్డి పాకాల యాదయ్య, పోలిమెర లింగయ్య, మెట్టు ఎల్లమ్మ, వలిగొండ యాదయ్య, మామిడి శ్రీను,పొలిమేర పర్వతాలు, డైరెక్టర్ గా ఎన్నికయ్యారు.అంతకుముందు ఎన్నికల సమయంలో కొంత గంతర గోల వాతావరణం పరిస్థితి నెలకొంది. గత చైర్మన్ పాల సంఘం కార్యాలయంలోనీ పలు రికార్డులను తీసుకొని వెళ్లడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుత పాలకవర్గం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రికార్డులను తిరిగి ఇవ్వడం జరిగింది. అనంతరం ఎన్నికల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వలిగొండ సత్యనారాయణ, మెట్టు వెంకటేశం, ఆవుల సుందర్, అడపు యాదయ్య, గంధం రాజు, మెట్టు పరమేష్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూర్ (ఎం) జూన్ 30 (జనంసాక్షి)
మండల కేంద్రంలో సోలిపురం ప్రతాప్ రెడ్డి యాస పద్మా రెడ్డి ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఉద్యోగ విరమణ పొందిన టీచర్లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలోటీచర్లు లెక్చరర్లు నేర్పిన విద్యాబుద్ధుల వల్లే నేడు ఎమ్మెల్యే గా ఎన్నిక కావడానికి దోహదపడ్డాయని సమాజంలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో గొప్పదన్నారు దేశానికి ఎంతోమంది మేధావుల ను అందించిన టీచర్లకు ప్రతిఒక్కరూ రుణపడి ఉండాలన్నారు ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేము ఉపాధ్యాయ వృత్తికీ విరమణ చేసాం కానీ సామాజిక బాధ్యత మాపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఎంపీపీ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జడ్పీటీసీ నరేందర్ గుప్తా ఎంపీటీసీ కవిత ఇంద్రారెడ్డి మాజీ సర్పంచ్ నగేష్ పాక్స్ చైర్మన్ శేఖర్ రెడ్డి వైస్ పాక్స్ చైర్మన్ జహంగీర్ ఉపాధ్యాయులు పిర్ టియూ టీస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



